జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 27-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 437 పేజీలు: 4 వెల : రూ.7


# నేడు వినాయక చవితి

* వాడవాడల్లా సిద్ధమైన మండపాలు * గణనాథుని ఆలయాల వద్ద ఏర్పాట్లు పూర్తి * లంబోధరుని విగ్రహాల కొనుగోలుకు బారులు తీరిన యువత * పండ్లు, పత్రి, పూలు కొనుగోలుదారులతో కిక్కిరిసిన మార్కెట్ * జిల్లావ్యాప్తంగా ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ





**శ్రీకాకుళం, ఆగస్టు 26 (వార్త):** గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ప్రారంభం కానుంది. భారత దేశంలోని హిందువులు చేసుకునే ప్రధాన పండుగల్లో వినాయక చవితి ప్రధానమైంది. వినాయక ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసేందుకు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా గణపతి మండపాలను సిద్ధం చేశారు. లంభోధరుని విగ్రహాల కొనుగోలుకు యువత శ్రీకాకుళం తరలివచ్చారు. మట్టి వినాయక ప్రతిమలను స్వచ్ఛంద సంస్థలతో పాటు పర్యావరణ శాఖాధికారులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు ఉచితంగా పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో చేసిన విగ్రహాలను పూజలకు వాడొద్దని విస్తృతంగా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అవగాహన కల్పించినప్పటికీ కొందరు ఆ విగ్రహాలనే పూజలకు కొనుగోలు చేశారు. పండ్లు, పూలు, పత్రి కొనుగోలు చేసేందుకు తరలిరావడంతో పెద్దమార్కెట్, రైతుబజార్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాలు కిటకిటలాడాయి.

# పార్టీలో పనిచేసే వారికి గుర్తింపు

* కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్, అనిత, అచ్చెన్నాయుడు * టీడీపీ శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం

**శ్రీకాకుళం, ఆగస్టు 26 (వార్త):** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు, సముచిత స్థానం ఉంటుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హెూంమంత్రి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులతో కలిసి జిల్లా పార్లమెంట్ విస్త్రృతస్థాయి సమావేశం నిర్వహించారు. మంత్రులు మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేద్దామన్నారు. వైసీపీ పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చాలా చాలా ఇబ్బందులు పడ్డారని, అయినా అధైర్యపడకుండా సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు పాటుపడ్డారన్నారు. త్వరలో పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడి నియామకం జరుగుతుందన్నారు. సమావేశంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, గౌతు శిరీష, బగ్గు రమణమూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, మాజీఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# చిత్తశుద్ధి ఉన్న నేత వేణుగోపాలం

* ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు
* నగరంలో పైడి వేణుగోపాలం అభినందన సభ

**శ్రీకాకుళం, ఆగస్టు 26(వార్త):** పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే నాయకుడు పైడి వేణుగోపాలం ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని క్రిస్టల్ ప్యాలెస్‌లో నూతనంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పైడి వేణుగోపాలం అభినందన సభను పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. వేణుగోపాలంను పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే కార్యకర్తలను సైతం నాయకులుగా తీర్చిదిద్దే పార్టీ ఏదైనా ఉంటే అది భారతీయ జనతాపార్టీ మాత్రమేనని అన్నారు. బీజేపీ ఏపీ ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. 1997లో బీజేపీలో చేరానన్నారు. 28 ఏళ్లుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశానని గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షునిగా, నాలుగుసార్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా, ఎగ్జిక్యూటివ్ మెంబరుగా, రెండుసార్లు ఉపాధ్యక్షునిగా, సెల్స్, డిపార్టుమెంట్స్ కోప్రబారిగా పని చేశానన్నారు. మరోసారి తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిరిపురపు తేజేశ్వరరావు, బీజేపీ శ్రీకాకుళం జిల్లా మాజీ అధ్యక్షులు బిర్లంగి ఉమా మహేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జ్ విజయనందర్ రెడ్డి, నాయకులు పోకతోట సింహాచలం, శవ్వాన ఉమా మహేశ్వరి, అట్టాడ రవిబాబ్జితో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎరువులు.. బ్లాక్ మార్కెట్‌కు!

* పక్కదారి పడుతున్న యూరియా
* యూరియా కోసం గంటల తరబడి రైతుల ఎదురుచూపు
* అధిక ధరకు విక్రయిస్తున్న వ్యాపారులు
* వ్యాపారులతో కుమ్మక్కవుతున్న వ్యవసాయాధికారులు
* పట్టించుకోని పాలకులు

**ఎల్ఎన్‌పేట/హిరమండలం, ఆగస్టు26(వార్త):** ఎల్ఎన్‌పేట, హిరమండలం మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా కొరత వల్ల ఎల్ఎన్‌పేట జంక్షన్, హిరమండలం ప్రైవేటు ఎరువుల దుకాణాల వద్ద రైతులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సివస్తోంది. ఒకవైపు వర్షం కురుస్తున్నప్పటికీ మంగళవారం ఉదయం 7 గంటల నుంచి రైతులు ఎరువుల కోసం షాపుల ముందు బారులు దీరారు. రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉండవలసిన ఎరువులు పక్కదోవ పడుతున్నాయన్న బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం ఎరువులకు ఆందోళన వద్దని, సరిపడా ఎరువులను అందుబాటుల ఉంచామని చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో ఎరువుల పంపిణీకి చాలా వ్యత్యాసం ఉంది. ఏ ఒక్క రైతుకు సరిపడా ఎరువులు పంపిణీ కావడం లేదు. వ్యవసాయ అధికారులు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల యజమానులు కుమ్మక్కై రైతు సేవా కేంద్రాల నుంచి యూరియాను పక్కదోవ పట్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని రైతులు విమర్శించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేర నియంత్రణకు కార్డన్ అండ్ సెర్చ్

**మందస, ఆగస్టు 26(వార్త):** నేర నియంత్రణకు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ సోదాలు నిర్వహిస్తున్నామని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. బుడార్సింగి పంచాయతీ పాతకోట గ్రామంలో మంగళవారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గంజాయి, నాటు సారా, మద్యం అక్రమ రవాణా, నిల్వలు, నిషేధిత పదార్థాలు గుర్తించేందుకు తనిఖీలు జరిపారు. రికార్డులు లేని అనధికార వాహనాలను సీజ్ చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యక్రమా లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- రాష్ట్ర హెూం మంత్రి అనితను కోరిన జిల్లా దళిత, ఆదివాసీ సంఘాల జేఏసీ నేతలు డా.కంఠ వేణు, తైక్వాండో శ్రీను
- డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేత



**శ్రీకాకుళం, ఆగస్టు 26(వార్త):** దళిత, ఆదివాసీలకు రక్షణ కల్పించే అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను శ్రీకాకుళం జిల్లా దళిత, ఆదివాసీ సంఘాల జేఏసీ నేతలు డా.కంఠ వేణు, తైక్వాండో శ్రీను కోరారు. జిల్లా పర్యటనకు మంగళవారం విచ్చేసిన ఆమెను ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో వారు కలుసుకుని వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ, ఎస్టీలు ఫిర్యాదు చేసిన సమయంలో కేసుల నమోదులో జాప్యం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రద్దు చేసిన దళిత, ఆదివాసీ సంక్షేమ పథకాలు పున రుద్ధరించేలా కృషి చేయాలని కోరారు. జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణను జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గిరిజనుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి




**మందస, ఆగస్టు 26(వార్త):** గిరిజన యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుమలకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆది కర్మయోగి అభియాన్ శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో అన్ని శాఖల సిబ్బంది కన్వర్జెన్స్ మీటింగ్స్ నిర్వహించి, గ్రామీణ యువత, మహిళలకు అవగాహనతో పాటు బ్యాంకుల ద్వారా రుణ సౌక ర్యాన్ని కల్పించి ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా తయారు చేయాలని సూచించారు. కార్యక్ర మంలో ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ హరికృష్ణ, శిక్షణ కోఆర్డినేటర్లు సీతారాం, తిరుపతిరావు, ఎంఈవో లక్ష్మణరావు, ఏవో రుషేశ్వరరావు, మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వెలుగు, ఉపాధి హామీ, ఐసీడీఎస్, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యానికి మేలు

**వీరఘట్టం, ఆగస్టు 26(వార్త):** ప్రకృతి వ్యవ సాయంతో ఆరోగ్యం, అధిక దిగుబడులు సాధించ వచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య అన్నారు. మంగళవారం ఆమె గంగంపేటలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి సంబం ధించిన పీఎండీఎస్ విధానంతో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు చెందిన ఎకరా పొలంలో మైసూరు మల్లిక వరి రకం, మరో ఎకరంలో మినుములు, పెసర, ఉలవలు, వేశామన్నారు. మరో 3 ఎకరాల్లో గులిరాగి ఏటీఎం మోడల్‌లో వేయడానికి ప్రణా ళిక సిద్ధం చేశామన్నారు. గంగంపేట రైతులకు గట్ల మీద వేసుకోవడానికి కందులను ఉచితంగా సరఫరా చేశామని తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ టెక్నికల్ టీం ఏపీసీఎన్ఎఫ్ హెడ్ దేవుళ్ల, జి.హేమసుందర్, సి.ప్రకాష్ జిల్లా డీపీఎం ఎం.శ్రావణ్‌కుమార్, ఏఈఓ రాజేష్, సింహాచలం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# సురంగి రాజా వారి మైదానం అభివృద్ధికి చర్యలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 26(వార్త):** స్థానిక సురంగి రాజా మైదానం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు తెలిపారు. ముఖ్య పర్య వేక్షకుడు ఇలియాస్ మహమ్మద్(సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) పర్యవేక్షణలో జిల్లా క్రికెట్ సంఘం సహాయ కార్యదర్శి నగిరి బెనర్జీ ఆధ్వర్యంలో ఐసీసీ క్రికెట్ క్లబ్ ప్రతినిధులు.. ఎమ్మెల్యే బెందాళం అశోక్, నియోజకవర్గ జనసేన నాయకులు దాసరి రాజును సంప్రదించారు. వీరి సూచన మేరకు జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ బి.సురేష్‌ను కలిసి సురంగి రాజా మైదానం అభివృద్ధిపై ఎంవోయూకు నివేదిక సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, బత్తుల వెంకటరమణ, ఐసీసీ క్రికెట్ క్లబ్ కోచ్ దక్కత గోపి, దట్టి ఈశ్వరరావు, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు



## మూడు దశాబ్దాల హెూమియో ఆసుపత్రి మూత

**జలుమూరు, ఆగస్టు 26 (వార్త):** శ్రీముఖలింగంలోని మూడు దశాబ్దాల చరిత్ర గల హెూమియో ఆసుపత్రి మూతపడింది. శ్రీముఖలింగం పరిసర 25 గ్రామాల ప్రజలు నిత్యం వైద్య సేవలు పొందుతుండగా, డాక్టర్, సిబ్బంది లేకపోవడంతో రెండేళ్ల క్రితమే సేవలు నిలిచిపోయాయి. ఆసుపత్రి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థుడు నాయుడుగారి రాజశేఖర్ కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.

## నేత్ర దానానికి ప్రజలు ముందుకు రావాలి




**మందస, ఆగస్టు 26(వార్త):** నేత్ర దానానికి ప్రజలు ముందుకు రావాలని మందస వైద్యాధికారి డాక్టర్ కె.మోనిక, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రోణంకి వెంకటరమణ కోరారు. జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడు తూ నేత్రదానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని, ఒకరి నేత్రదానం ఇద్దరికీ వెలుగునిస్తుందన్నారు. నేత్రదానంపై అపోహలు వీడాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఎ.పెంటమ్మ, హెచ్‌వీ టి.విజయభారతి, నర్సింగ్ ఆఫీసర్ జి.వెంకట లక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ వి.శైలజ, హెల్త్ అసిస్టెంట్ ఎస్.ప్రేమ్ పాల్గొన్నారు.

## దివ్యాంగులు, రైతులకు అన్యాయం



**మందస, ఆగస్టు 26(వార్త):** కూటమి పాలనలో దివ్యాంగులు, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని వైకాపా మండల అధ్యక్షుడు దల్లి జానకి రెడ్డి ఆరోపించారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడాదిగా సామాజిక పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు మోసపోయారని, ఎరువులు కోసం రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అర్హులైన వృద్ధులకు తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని, తొలగించిన వికలాంగ పింఛన్లు కొనసాగించాలని, మందస మండలంలో ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## మదర్ థెరిసా జయంతి వేడుకలు

**జలుమూరు, ఆగస్టు 26 (వార్త):** జలుమూరు మోడల్ ప్రాథమిక పాఠశాలలో మదర్‌థెరిసా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎం.వరప్రసాదరావు మాట్లాడుతూ.. మదర్‌థెరిసా సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మాధవరావు, ఉపాధ్యాయుడు మెండ రామారావు, ప్రసాదరావు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బాల్య వివాహాలు జరిపిస్తే రెండేళ్ల జైలు శిక్ష

**పలాస, ఆగస్టు 26(వార్త):** పలాస మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సును మంగళవారం పలాస ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియే షన్ వైస్ ప్రెసిడెంట్ పట్నాయక్, లోకేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరప రాదని, జరిపించిన వారికి రెండేళ్ల వరకు శిక్ష వేయవచ్చని తెలిపారు. బాల, బాలికలకు ఏదైనా సమస్య ఉంటే ఉచిత న్యాయ సహాయానికి 1500, 1098కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జీఎంఎస్ అనిల్‌రాజ్, వాకాడ రవి తదితరులు పాల్గొన్నారు.






## దివ్యాంగుల పింఛన్లు ఏరివేత దారుణం

**ఇచ్ఛాపురం, ఆగస్టు 26(వార్త):** అనేక ఏళ్లుగా పింఛన్ అందుకుంటున్న దివ్యాంగులు నేడు ఆరోగ్యవంతులుగా మారిపోయారా అని కూటమి ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలఖరులతో మాట్లాడారు. దివ్యాంగుల పింఛన్ల ఏరివేత దారుణమన్నారు. వేలాదిమందిగా వికలాంగులు ఆయా జిల్లాల కలెక్టరేట్ల వద్ద చేసిన ధర్నాలు, ఆందోళనలు ప్రభుత్వానికి కనిపించడం లేదా.. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు. తొలగించిన పింఛన్లు తిరిగి పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కారింగి మోహన్‌రావు, బాకి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## వరద నీటిలో వెళ్లాల్సిందేనా..?



**నరసన్నపేట, ఆగస్టు 26(వార్త):** నరసన్నపేట –గొట్టిపల్లి ఫ్లైఓవర్ వద్ద భారీగా నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ మార్గం మీదుగా సుమారు 15 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు ఈ ముంపు నీటిలోనే వెళ్లాల్సి ఉంది. వర్షాలకు ప్రతిసారి ఈ పరిస్థితి తప్పడం లేదు. అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటే సమస్య పునరావృతం కాకుండా ఉంటుందని స్థానికులు తెలిపారు.

## ఆస్తి పన్ను చెల్లింపులో మోసపోకండి

**ఇచ్ఛాపురం, ఆగస్టు 26(వార్త):** మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను, కుళాయి పన్ను చెల్లింపులో మోసాలుకు గురి కావద్దని మున్సిపల్ కమిషనర్ రమేష్ తెలిపారు. కొంతమంది సైబర్ మోసగాళ్లు ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించాలని ఫోన్ ద్వారా కోరుతున్నారని వాటిని నమ్మవద్దని హితవు పలికారు. సచివాలయం వార్డు రెవెన్యూ కార్యదర్శి లేదా మున్సిపల్ రెవెన్యూ సిబ్బందికి మాత్రమే కార్యాలయంలో గానీ, ఆన్ లైన్‌లో గానీ చెల్లించాలని కోరారు. ఎవరికి ఫోన్ పే చేయవద్దని తెలిపారు.

## వర్షాలకు గిరిజనులు అప్రమత్తంగా ఉండాలి

**మందస, ఆగస్టు 26(వార్త):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ ఎస్టీ విభాగం అధ్యక్షుడు సవర నీలకంఠం (బిట్టుబాబు) కోరారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాతావరణం మార్పుతో గిరిజన ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాలకు గెడ్డలు, వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గెడ్డలు, వాగులు దాటే ప్రయత్నం చెయ్యవద్దని, అత్యవసరమైతే.. ఒకరికొకరు తోడుగా ఉండాలన్నారు. ఇంటి నుంచి బయటికి రావద్దని హితవు పలికారు.



# ఎరువుల కొరత కూటమికి పట్టదా..!

**- పోలాకి జడ్పీటీసీ సభ్యుడు**

**డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య**

**నరసన్నపేట, ఆగస్టు 26(వార్త):** ఎరువుల కొరత కూటమికి పట్టదా అని నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు, పోలాకి జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎరువుల దుకాణం ముందు పడిగాపులు కాస్తున్న రైతులను చూస్తే మనసు కలచివేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితి గత ఐదేళ్లలో ఎప్పుడు రాలేదన్నారు. రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం దారు ణంగా వైఫల్యం చెందిందని, దీనికి ప్రధాన కారణం కూటమి నాయకులు ఎరువు లను బ్లాక్ మార్కెట్‌కు తరలించడమే కారణమన్నారు. ఈ ప్రభుత్వానికి రైతన్నల ఉసురు తప్పక తగులుతుందన్నారు. ఇప్పటికైనా రైతాంగానికి అవసరమైన ఎరువులు సరఫరా అయ్యేలా కూటమి ప్రభుత్వ నాయకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**మందస, ఆగస్టు 26(వార్త):** మందసలోని ఎఫ్‌పీ షాప్–8 పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులను మంగళ వారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు కొర్నాన నాగేశ్వరరావు, గువ్వాడ లక్ష్మీనారా యణ, రాజాన మహేష్, దేవరశెట్టి మార్కండేయులు, జగన్నాథ బెహర, కృష్ణారావు, ఆర్.తిరుపతి, జనసేన నాయకుడు సంతోష్ పండా, డీలర్ కొర్నాన పార్వతి, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, కూటమి పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

**కొత్తూరు, ఆగస్టు 26 (వార్త):** మాతల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ లకు సంక్షేమం చేరేలా ఈ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు పని.. ప్రతి చేనుకు నీరు ఎక్కడ?

**-వంశధార నీరు లేదు...ఎరువులు లేవు -రైతులు సాగుచేసేది ఎలా - మండల సమావేశంలో సభ్యుల మండిపాటు**




**పలాస, ఆగస్టు 26(వార్త):** ప్రతి రైతుకు పని.. ప్రతి చేనుకు నీరు ... ఎక్కడుంటూ మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పలాస ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయికృష్ణ, చినంచల, లక్ష్మీపురం ఎంపీటీసీ బమ్మిడి దుర్యోధనరావు, గొండు మోహనరావు, అమలకుడియా సర్పంచ్ కొర్ల శిరీష మాట్లాడుతూ వంశధార నీరు విడుదల చేసి నెల రోజులవుతున్నా శివారు ప్రాంతాల భూములకు రాలేదన్నారు. రైతాంగానికి కావాల్సిన ఎరువులు అందడం లేదని, ఎరువులు పంపిణీలో కోతతో పాటు, పసుపు రంగు బిల్లలు పెట్టుకున్న వారికే ఎరువులు అందుతున్నాయని ఆరోపించారు. సర్పంచ్ కొర్ల శిరీష మాట్లాడుతూ పంచాయతీలకు ఏడు నెలలుగా నిధులు విడుదల చేయకుండా పరిపాలన ఎలా చేయాలని, పుపరిపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఎంపీటీసీ బమ్మిడి దుర్యోధనరావు మాట్లాడుతూ ప్రతీ సమావేశంలో సమస్యలు ఏకరువు పెడుతున్నా.. పరిష్కారం కావడం లేదన్నారు. తహసీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ వలస వెళ్లిన వారికి సమాచారాన్ని అందించి స్మార్ట్ కార్డులు అందుకునేలా ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రవికుమార్, ఎంపీడీవో కె.వసంతకు మార్, ఈవోఆర్డీ మెట్ట వైకుంఠరావు, వైస్ ఎంపీపీలు తలగాన శ్రీరాములు, నవర దాలమ్మ, నర్పంచ్‌లు బాడాన పుష్పలత, తామాడ మదన్, బొంతన రాజేశ్వరి, దువ్వాడ వామాక్షి, కొర్ల సంతోష్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## వినాయక మండపాల్లో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి

**- మాజీ మంత్రి డాక్టర్ సీదిరి**

**పలాస, ఆగస్టు 26(వార్త):** వినాయక మండపాల్లో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, వైసీపీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. మంగళవారం ఆయన పలాసలో విలేఖరులతో మాట్లాడారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక సమన్వయం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గణనీయమైన సంప్రదాయ విలువలను కాపాడుకుంటూ వినాయక ఉత్సవాలను నిర్వహిస్తే, భవిష్యత్ తరాలకు మంచి ఉదాహరణ అవుతుందన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మన రాష్ట్రం అభివృద్ధి సాధించాలని, ప్రజలందరి జీవితాలు సుఖశాంతులతో నిండి పోవాలని ఆకాంక్షించారు.

# డీఎస్సీలో ఆమె మెరిసింది..
# ఆ ఇంట సంతోషం విరిసింది..!

**-ఎస్జీటీ పోస్టుకు ఎంపిక**

**-జిల్లా 10వ ర్యాంకర్‌గా సాధారణ గృహిణి**

**మందస, ఆగస్టు 26(వార్త):** పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారో సాధారణ గృహిణి. ఇద్దరు కుమారులను తీర్చిదిద్దుతునే తాను కూడా ఉపాధ్యాయురాలిని కావాలన్న ఆమె కృషి విజయతీరాలకు నడిపించింది. మందసకు చెందిన బనిశెట్టి శివప్రసాద్ భార్య చల్లా సంతోషికుమారి పెద్ద కుమారుడు శ్యాంచంద్ బీటెక్, వెంకట్‌అవినాష్ ట్రిపుల్ ఐటీ చదువుతున్నారు. ఓ వైపు గృహి ణిగా బాధ్యతలు నెరవేర్చుతూనే.. కుమారులను పెంచి పెద్ద చేస్తూ.. తాను డీఎస్సీకి ప్రిపేరయ్యారు. ఆ పరీక్షలో ఆమె 90.77 మార్కులు సాధించి, జిల్లాలో 10వ ర్యాంకు సాధించి, ఎస్జీటీగా ఎంపికయ్యారు. ఆమెకు స్థానికులు అభినందనలు తెలిపారు.





## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

**ఇచ్ఛాపురం, ఆగస్టు 26(వార్త):** పురుషోత్తపురం పురపాలక ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన హెచ్ఎం లత, దేవరాజ్, రాజ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, సత్యవాణి రాజగోపాల్, ఫల్గుణరావును మంగళవారం హెచ్ఎం వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంఈవో కురమాన అప్పారావు, స్కూల్ చైర్మన్ కృష్ణ, కౌన్సిలర్లు ప్రేమ్‌కుమార్, తిరుపతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




**వీరఘట్టం, ఆగస్టు 26(వార్త):** మట్టి విగ్రహాలనే పూజిద్దాం.... పర్యావరణాన్ని రక్షిద్దామంటూ ఎస్ఐ జి.కళాధర్ పిలుపునిచ్చారు. నీలానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను మంగళవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగంతో పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చన్నారు. యువ నాయకులు లీలా ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుంట్రెడ్డి రవిప్రసాద్ పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం ..పర్యావరణాన్ని రక్షిద్దాం



**గ్లో ఆధ్వర్యంలో ..**

**మందస, ఆగస్టు 26(వార్త):** గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ(గ్లో) ఆధ్వ ర్యంలో హరిపురంలో మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పర్యావరణానికి ఈ ప్రతిమలు హాని చేయవని, ప్రతీ ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే వినియోగించాల న్నారు. కార్యక్రమంలో బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్ కుమార్, ఔగాన ఈశ్వరరావు, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ..**

**ఇచ్ఛాపురం, ఆగస్టు 26(వార్త):** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. పైడిశెట్టి దినేష్ వీటిని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆసి లీలారాణి, మోహన్ వెంకటేష్, కృష్ణారావు, తులసీదాసు, గోపి చౌదరి, గోపాల్, షణ్ముఖ, వీకే ప్రసాద్, కృష్ణమూర్తి రెడ్డి, ప్రపుల్లా, రామారావు నవీన్ పాల్గొన్నారు.



**పలాస, ఆగస్టు 26(వార్త):** ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ క్లబ్, ఈకో క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 250 మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతిరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధు, లైబ్రరీ నరసింహులు, సైన్స్ విభాగ అధ్యక్షుడు శ్రీనివాస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అసంఘటిత కార్మికులకు ప్రమాద బీమా



**పలాస, ఆగస్టు 26(వార్త):** అసంఘటిత కార్మికులకు ప్రమాద బీమా అందించే లక్ష్యంతో 'నమస్తే' పథకం ప్రారంభమైందని మునిసిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. వ్యర్థ సేకరణ కార్మికులు, కుటుంబ సభ్యుల వివరాలు నమస్తే పథ కంలో నమోదు చేస్తే, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి, వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కల్పిస్తామన్నారు. ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు, ప్రమాదంలో గాయపడిన వారికి లక్ష రూపాయలు అందజేస్తామని తెలిపారు. వ్యర్థ సేకరణ పనిలో నిమగ్నమైన కార్మికులందరూ తమ పేర్లను ఈ పథకంలో నమోదు చేయించుకోవాలని కోరారు. రిసోర్స్ సంస్థ ప్రతిని ధులు వై.చిట్టిబాబు, టి.పావని ఉద్యోగులకు ఈ పథకంపై అవగాహన కలిగించారన్నారు.

## బురదలో వ్యాపారాలు



**కొత్తూరు, ఆగస్టు 26 (వార్త):** కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలో పండ్ల వ్యాపారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షానికి ఆ ప్రాంతం బురదతో నిండిపోవడంతో వీరికే గాకుండా కొనుగోలుదారులలు, వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో దుకాణాలు నిర్వహించడం కష్టసాధ్య మవుతోంది. వర్షం పడిన ప్రతిసారీ కాంప్లెక్సు ఆవరణ చిత్తడిగా మారడంతో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై నాయకులకు, అధికారులుకు ఎంత మొరపెట్టుకున్నా ఉపయోగం లేదని వారు వాపోతున్నారు. ఈ సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## జనాలతో కిక్కిరిసిన మార్కెట్.

**హిరమండలం, ఆగస్టు 26(వార్త):** వినాయక చవితి సందర్భంగా మంగళవారం ఎల్ఎన్ పేట, హిరమండలం మార్కెట్లలో సందడి నెలకొంది. గణపతి పూజకు అవసరమైన పూజా సామగ్రి, విగ్రహాల కొనుగోలుకు పట్టణంలోని ప్రధాన మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546